ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 26
సంచిక : 137
పేజీలు : 3
శుక్రవారం, ఫిబ్రవరి 06, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## సిపిఎం నుండి తమ్మినేని కోటేశ్వరరావు బహిష్కరణ



**టి మీడియా,జనవరి 5,ఖమ్మం రూరల్:** పార్టీ నిర్ణయాలను, క్రమశిక్షణను ఉల్లంఘించి, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న తమ్మినేని కోటేశ్వరావును పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీకి సంబందం లేకుండా కోటేశ్వరరావు చేసిన చర్యలు పార్టీకి తీవ్ర నష్టం కలిగించాయని, ఆయా సందర్భాలలో అంతర్గతంగా క్రమశిక్షాణ చర్యలు తీసుకున్నప్పటికి ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. ఆయన చేసిన పొరపాటులన సరిదిద్దటానికి అనేక ప్రయత్నాలు చేసిన మార్పు రాలేదని సుదర్శన్ రెడ్డి తెలిపారు. తాజాగా ఏదులా పురం మున్సిపల్ ఎన్నికలలో ప్రత్యర్థిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులతో కుమ్మక్కై పార్టీ నిర్ణయానికి భిన్నంగా తన భార్యను పోటీ నుండి ఉపసంహరించి తమ్మినేని కృష్ణయ్య భార్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించడమే కాకుండా , తెల్దారు పల్లిలో మిగతా ఇద్దరు పార్టీ అభ్యర్థులను కూడా ఉపసంహరించే ప్రయత్నాశీ చేశాడని తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజలు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి.

# కిం కర్తవ్యం

**-వెన్నాడుతున్న కోవర్టులు భయం**
**- రంగం లోకి మధ్యవర్తిత్వం (బ్రోకర్) చేసే వారు**


**టీ మీడియా ,ఫిబ్రవరి 5, ఖమ్మం బ్యూరో:** మున్సిపాలిటీలకుఅభ్యర్థిగా వివిధ పార్టీల నుంచి వారంతా కోవర్టుల సమస్య తో ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. ఈ సమస్య ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, ల్లోనే నెలకొంది. ఈ క్రమంలోనే ఒకే పార్టీ నుంచి ఇద్దరు, ముగ్గురు నామినేషన్లు వేయగా వారిలో వారే నాకే పార్టీ టికెట్ వస్తుందనే ఆశతో మరొకరిని విత్ డ్రా చేయించరు.ఇందు కోసం మధ్యవర్తిత్వం (బ్రోకర్) చేసే వారు సైతం కొంత లబ్ధిచూసుకొని నేను వారిని విత్ డ్రా చేసే బాధ్యత తిసుకు న్నారు. అధికారిక అభ్యర్థులేమో వీధుల్లో ప్రచారం చేసుకుంటుండగా . బంగబడ్డ కొందరేమో కోవర్టు షురూ చేశారు. ఇది ఆందోళనగా మారింది.

**దూకుతున్న ఆశావహులు**

ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నాయి. అదే సమయంలో అభ్యర్థులు మాత్రం తమ రాజకీయ భవిష్యత్తు కోసం 'గోడ దూకడానికి' సిద్ధమవుతున్నారు. నిన్నటి వరకు ఒక పార్టీ కండువా కప్పుకుని తిరిగిన నేతలు, నేడు మరో పార్టీ తీర్థం



పుచ్చుకుంటూ ఓటర్లను అయోమయానికి గురిచేస్తున్నారు. టికెట్ ఆశించి దక్కని వారు అధికార, ప్రతిపక్ష పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారు. ఒకే వార్డు నుంచి ఇద్దరు, ముగ్గురు బలమైన నేతలు టికెట్ ఆశించినప్పుడు, పార్టీ ఒకరికే అవకాశం ఇస్తుంది. దీంతో భంగపడ్డ నేతలు పక్క






పార్టీలోకి వెళ్లి అక్కడి నుండి కోవర్టు కి సిద్ధమవుతు న్నారు.ఖమ్మం జిల్లాలోమధిర, ఏదులాపురం లో ఇప్పటికే గోడ దూకరు.

**అయోమయంలో ఓటర్లు**

ఖమ్మం జిల్లాలోనిఅన్ని మున్సిపల్ ల్లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఇదే సమయంలో అభ్యర్థుల 'జంపింగ్' ధోరణితో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. పార్టీ సిద్ధాంతాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే నేతలు ప్రాధాన్యత ఇస్తున్నారని సామాన్య ప్రజలు విమర్శిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ కంటే వ్యక్తిగత సంబంధాలే ఎక్కువ ప్రభావం చూపుతాయని మరికొందరు అభిప్రాయపడుతు న్నారు. ఇది ఇలా ఉండగా ఏ రోజు ఏ నాయకుడు ఏ

మిగతా 3లో



## వైరా మున్సిపాలిటీలో
# కదం తొక్కిన గులాబీ దళం

**నామ--పువ్వాడ--తాత మధు రోడ్ షో కు భారీ స్పందన**

**టీ మీడియా ,ఫిబ్రవరి 5, వైరా :** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షో కు భారీ స్పందన లభించింది. అధిక సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రోడ్ షో ను విజయవంతం చేసారు. ఈ సందర్భంగా ముందుగా వైరా ఎస్టీ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, బీఆర్ఎస్ మూడవ వార్డ్ అభ్యర్థి కారుకొండ బోసు, తొమ్మిదవ వార్డ్ సీపీఎం అభ్యర్థి గుడిమెట్ల రజితలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయా వార్డుల్లో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ "కాంగ్రెస్ బాకీ కార్డు"లను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ మరోసారి బీఆర్ఎస్కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి బానోత్ చంద్రావతి, సీపీఎం పార్టీ డివిజన్ సెక్రటరీ వీరభద్రం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నియోజకవర్గ నాయకురాలు బానోత్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, వైరా రూరల్, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, సురేష్, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, వనమా వీశ్వేశ్వరరావు, బీఆర్ఎస్ ఖమ్మం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, ముత్యాల వెంకట అప్పారావు, షేక్ లాల్ మొహమ్మద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, నాయకులు ఎదునూరి శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు, వైరా పట్టణ, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు గొల్లపూడి హరికృష్ణ, మోరంపూడి సాయి, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, సద్దాం, విజయ్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# గంజాయి పట్టివేత

**టీ మీడియా, ఫిబ్రవరి 5, భద్రాచలం టౌన్ :** భద్రాచలం ఆర్ టి ఎ ఆఫీసు వద్ద కార్ లో తరలిస్తున్న గంజాయి స్వాధీనం చేసుకున్నారు.. ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సి ఐ శ్రీనివాస్ సిబ్బంది కలిసి ఆర్ టి ఎ ఆఫీసు భద్రాచలం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక కార్(౧+ 08 నా 9088) ను ఆపి తనిఖీ చేయగా దానిలో 15.070 న్స్ర ల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఈ గంజాయి ఒరిస్సా నుంచి హైదరాబాద్ కు తరలి స్తున్నట్లుగా నిందితుల విచారణలో వెల్లడయ్యింది. ఈ గంజాయి కేసులో ూ1) రఘు విష్ణోయి ,జీడిమెట్ల, రంగారెడ్డి (జిల్లా),ూ2) శేఖర్ రామ్

మిగతా 3లో

# పరీక్షా కేంద్రాలలో తనిఖీలు

**టీ మీడియా ఫిబ్రవరి 5, భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణను తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీ సిహెచ్. హేమచందర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావుతో కలిసి కొత్తగూడెం, పాల్వంచ, అశ్వరావుపేట, ములకలపల్లి, భద్రాచలం ప్రాంతాల్లోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించారు.ఈ తనిఖీల సందర్భంగా పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులు, ల్యాబ్ ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, ప్రశ్నపత్రాల గోప్యత, పరీక్షల నిర్వహణ విధానాలు, పారదర్శకత తదితర అంశాలను డిప్యూటీ సెక్రటరీ పరిశీలించారు. నిబంధనల ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రాల నిర్వాహకులకు, పరీక్షా సిబ్బందికి సూచనలు చేశారు. ఈ రోజున నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షల హాజరు



వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఉదయం నిర్వహించిన పరీక్షలలో జనరల్ విభాగంలో 923 మందికి గాను 898 మంది హాజరుకాగా 25 మంది గైర్హాజరయ్యారు. వృత్తి విద్య విభాగంలో 407 మందికి గాను 383 మంది హాజరై 24 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా 1330 మందికి గాను 1281 మంది హాజరు కాగా 49 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలలో జనరల్ విభాగంలో 782 మందికి గాను 761 మంది హాజరై 21 మంది గైర్హాజరయ్యారు. వృత్తి విద్య విభాగంలో

మిగతా 3లో



## రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ

**టీ మీడియా ,ఫిబ్రవరి 5, అశ్వాపురం:**మండల పరిధిలోని పాములపల్లి, మిట్టగూడెం, జగ్గారం, అశ్వాపురం గ్రామాల్లోని రేషన్ దుకాణాలతో పాటు మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను గురువారం అసిస్టెంట్ కలెక్టర్, తహసీల్దార్ సౌరబ్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ పంపిణీ ప్రక్రియపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్ నిర్వాహకులు అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మిట్టగూడెంలోని హైస్కూల్‌ను సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు.



## పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు

**-అప్పగించిన బ్లూ కోల్ట్స్ పోలీస్**

**టీ మీడియా ,ఫిబ్రవరి 5, ఖమ్మం బ్యూరో:**వైద్యం కోసం నగరానికి వచ్చిన సూర్యాపేట జిల్లా, చివెల్ల గ్రామానికి చెందిన గుగులోత్ లక్పతి తన వద్ద వున్న 35 గ్రాముల బంగారు ఆభరణాలను ఎక్కడో పోగొట్టుకున్నాడు. ఆలస్యంగా గుర్తించిన బాధితుడు డయల్ 100 కు కాల్ చేశారు. వెంటనే స్పందించిన ఖమ్మం 2 టౌన్ పోలీస్ బ్లూ కోల్ట్స్ పోలీస్ సిబ్బంది డి. శ్రీను, టి. భీముడు బాధితుడు తిరిగిన హాస్పిటల్, మెడికల్ షాప్ ప్రాంతాలలో సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి మెడికల్ షాప్ లో మర్చిపోయిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని ఖమ్మం టూ టన్ ఎస్ఐ రమేష్ సమక్షంలో బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ బాలకృష్ణ బ్లూ కోల్ట్స్ పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## ముళ్ల ప్రసాద్ కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ



**టీ మీడియా ,ఫిబ్రవరి 5, ఖమ్మం బ్యూరో:** కార్పొరేషన్ వాస్తవ్యులు ముళ్ళ ప్రసాద్ భార్య విజయలక్ష్మి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం ముళ్ళ ప్రసాద్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముళ్ళ ప్రసాద్ సోదరులు గోవిందరావు, మాధవరావు, అవినేని శేషయ్య, పూసులూరి సత్యనారాయణ, కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, బీకే. ప్రసాద్, కాంపాటి అనంత రామయ్య, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతిపత్రం

**టీ మీడియా ,ఫిబ్రవరి 5, కొణిజర్ల** :పంచాయతీ కార్మికులు తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ మండల అధ్యక్షులు నల్లమోతు నరేష్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని.మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగానే గ్రామ పంచాయతీ కార్మికులకు కూడా నెలకు రూ. 21,000 నుంచి రూ. 26,000 వరకు కనీస వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు.కార్మికులపై పనిభారం పెంచుతున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతినే కొనసాగించాలని విన్నవించారు.ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని, పీఎఫ్ , ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.వినతిపత్రం స్వీకరించిన ఎంపీడీవో గారు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఊరికోసం రోడ్డు ఇచ్చాం, పార్టీకి ఫండ్ ఇచ్చాం

### బీఫామ్ ఇవ్వకుండా మోసం చేశారు

**టి మీడియా, ఫిబ్రవరి 5, మహబూబాబాద్:**జాతీయ రహదారి నుంచి తండా వరకు ప్రజలు రాకపోకలు సాగించడానికి సొంత భూ మి నుంచి రోడ్డు వేసేందుకు అనుమతి ఇచ్చా మని, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీకి అవసరమైన ఫండ్ సమకూర్చామని, తమ కు టికెట్ ఇస్తామని నామినేషన్ కూడా వేయించి బీఫామ్ ఇవ్వకుండా మోసం చేశారని కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ అభ్యర్థి నిరసన తెలి పారు. తమ భూమి నుంచి రాకపోకలు సాగించ వద్దంటూ రోడ్డును జేసిబీతో తవ్వారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ పరిధిలో బుధవారం జరిగింది. బానోతు బుజ్జి ఆమె కుమారు లు నరేష్, సురేష్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఎన్నికల్లో తమకు రెండవ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయడానికి టిక్కెట్ ఇస్తామని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మరిపెడ మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి హామీ ఇచ్చారని, ఆ మేరకు తాము నామినేషన్ దాఖలు చేశామన్నారు. బీఫామ్ కూడా ఇవ్వలేదని బుజ్జి ఆవేదన వ్యక్తం చేసింది. ఈ కార ణంగానే రోడ్డు కోసం ఇచ్చిన స్థలాన్ని వెనక్కి తీసుకుంటున్నామని, లేనిపక్షంలో పెట్రోల్ పోసు కొని నిప్పంటించుకుంటామని భీష్మించారు. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ కృష్ణవేణి, సీఐ రాజ్ కుమార్ గౌడ్ సంఘటన



స్థలానికి చేరు కొని వారితో మాట్లాడి స్థానిక ప్రజలు ఇబ్బందు లు పడకుండా చూడాలని సర్దిచెప్పారు.



## అజ్మీర తండా యువకుడి

**-అసాధారణ విజయం.**

**టీ మీడియా ,ఫిబ్రవరి 5, తిరుమలాయపాలెం:** తిరుమలాయపాలెం మండలం అజ్మీర తండాకు చెందిన బోడ రమేష్ ప్రతిభకు గుర్తింపు లభించింది. భూగోళశాస్త్రంవిభాగంలోఆయనపీహెచ్‌డీ(డాక్టరేట్)పట్టాసాధించారు.“సావ రాజిక,ఆర్థిక దృక్పథం ద్వారా ఎంపిక చేసిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అధ్యయనం అనే అంశంపై ఆయన పరిశోధన పూర్తి చేసి పీహెచ్‌డీ పట్టాను పొందారు.గిరిజన కుటుంబంలో జన్మించిన బోడ రమేష్, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక పరిమితులను అధిగమిస్తూ ఉన్నత విద్యలో ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయం. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అమలులో గ్రామీణ ప్రాంతాల సామాజిక,ఆర్థిక పరిస్థితుల పాత్రను ఆయన తన పరిశోధనలో విశ్లేషించారు.

తిరుమలాయపాలెం మండలాన్ని కేస్ స్టడీగా తీసుకుని చేసిన ఈ పరిశోధన పాలసీ రూపకల్పనకు, గ్రామీణ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఉందని అకడమిక్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.అజ్మీర తండా వంటి గిరిజన ప్రాంతాల నుంచి పీహెచ్‌డీ స్థాయి పరిశోధకులు రావడం ఇతర యువతకు ప్రేరణగా నిలుస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు. బోడ రమేష్ సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ఉపసర్పంచ్

**టీ మీడియా ,ఫిబ్రవరి 5, అశ్వాపురం :** అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామంలో ఇటీవల క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ మరణించిన రాబియా అనే మహిళా కు ఒక కుమార్తె ఉన్న విషయాన్ని తెలుసుకున్న కళ్యాణపురం పంచాయతీ ఉప సర్పంచ్ చల్ల రాజేష్ వారి నివాసానికి వెళ్లి 2000 రూ నగదు, 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆ భగవంతుడు ఇలాంటి సమయాలలో మనోధైర్యాన్ని కలిగించాలని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఇందులో భాగంగా వారికి వారి కుటుంబ సభ్యులకు అహర్నిశలు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల లక్ష్మణ్ రావు, బాబురావు, రాజు, రాజేష్, బద్రి, గౌతమ్, శశి, చంటి తదితరులు పాల్గొన్నారు.





## సారపాక లో కోతుల బెడద



**టీ మీడియా ఫిబ్రవరి 5, భూర్గంపాడు :** సారపాక మెయిన్ రోడ్ లో ఆగి ఉన్న లారీ లోకి కోతుల గుంపు ఒక్కసారి గా దాడి చేయడం జరిగింది. డ్రైవర్ మీదకు వచ్చి దాడి చేయగా ఆ వ్యక్తి కోతుల భారీ నుండి తనని తాను రక్షించుకోవడానికి ఆగి ఉన్న లారీ లో నుండి రోడ్డు మీదకు అకస్మాత్తుగా దూకడం జరిగింది. ఈ దూకే క్రమంలో అటు నుండి వస్తున్న ఆటో కి తగలడం వలన లారీ డ్రైవర్ కి గాయాలు అయ్యాయి. ఆ గాయాలు అయిన సమయంలో అదే దారిలో వెళ్తు ఉన్నటువంటి కొంత మంది వ్యక్తులు కలిసి 108 కి ఫోన్ చేసి హాస్పటల్ పంపించడం జరిగింది. గతంలో కంటే ఈ ఏరియా లో బాగా కోతుల బెడద ఎక్కవ అయిందని, కోతులు ఇళ్ళలోకి వస్తున్నాయి అని, పిల్లలను స్కూల్ కి, ట్యూషన్ లకి తీసుకు వెళ్ళేటప్పుడు కానీ, ఏవైనా కూరగాయలు తెచ్చుకునే టప్పుడు కానీ, చేతుల్లో ఏవైనా సంచులు కనబడిన కోతులు మీదకు ఎగబడుతున్నాయి అని, ఈ కోతులతో చాలా భయానక వాతావరణం నెలకొంది అని, సంబంధిత అధికారులు ఈ విషయం లో చొరవ చూపి, ఈ సమస్య ను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



## పండితాపురం సంతలో వృద్ధుడి మృతదేహం

**టీ మీడియా ,ఫిబ్రవరి 5, కామేపల్లి:**పండితాపురం పశువుల సంతలో ఓ వృద్ధుడి (60)మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతుడు రఘునాథపాలెం మండలం పెద్ద ఈర్లపూడి తాటాకుల తండాకు చెందిన వ్యక్తిగా పోలీసులు భావిస్తున్నారు. అధికంగా మద్యం సేవించడం వల్లే ఆయన మృతి చెంది ఉండవచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు



## బిఆర్ఎస్ నుండి వెంకన్నబహిష్కరణ

**-మండల అధ్యక్షులు భాష గొని వీరన్న**

**టీ మీడియా,ఫిబ్రవరి 5, తిరుమలాయపాలెం:**తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో గత స్థానిక సంస్థల ఎన్నికల నుంచీ బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తూ, పార్టీపై దుష్ప్రచారం చేస్తూ పార్టీని నిర్వీర్యం చేయడానికి పాల్పడిన హస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త వెంకన్న (పాల) ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందనిఈ నిర్ణయం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు,ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సూచనల ప్రకారం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ భాషబోయిన వీరన్న హస్నాబాద్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తీసుకున్న పార్టీ నిర్ణయం. నేటి నుండి కొత్త వెంకన్న కు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధాలు ఉండవని అన్నారు.

## కిం కర్తవ్యం

పార్టీలో ఉంటాడో తెలియడం లేదని అయోమయానికి గురవుతున్నారు. కొందరైతే ఏ పార్టీ నుంచి పోటీ చేస్తున్నావ్, ఏ కండువా నీది అని అడుగుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రెబల్స్ బెడద

ఇదిలా ఉండగా మున్సిపల్ ఎన్నికల్లో ఈసారి వివిధ పార్టీల నుండి టిక్కెట్లు ఆశించి భంగపడ్డ పలువురు బలమైన అభ్యర్థులు ఇండిపెండెంట్ లుగా ఎన్నికల బరిలో నిలిచారు. ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీలో అటు అధికార కాంగ్రెస్, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రెబల్స్ బెడద పట్టి పీడిస్తోంది.

**ఎవరి ఎత్తుగడ వారిదే!**

పార్టీల వారిగా ప్రధాన ఎత్తుగడలు, నినాదాలను పరిశీలించగా అధికార పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు (ఆరు గ్యారంటీలు) తమను గెలిపిస్తాయని ధీమా గా ఉండగా, బీఆర్ఎస్ గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి, పట్టణ మౌలిక వసతుల కల్పనను గుర్తు చేస్తూ ఓట్లు అడుగుతోంది.బీజేపీ అధికార పక్షాల వైఫల్యాలను ఎండగడుతూ, పట్టణ సమస్యలపై ఫోకస్ పెట్టింది.చైర్మన్ స్థానాలను దక్కించుకోవాల ని దిశగా కాంగ్రెస్ పార్టీ బలమైన నాయకత్వంతోప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తుంది. ముఖ్యంగా కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉండగా.. ప్రజలకు అందిస్తున్న పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలను అస్త్రంగా మ లుచుకు పక్క ప్లాన్ ముందుకు వెళ్తున్నట్లు ప్రజల్లో చర్చ జరుగుతుంది.బలమైన నాయకత్వాన్ని బరిలో నిలిపి పీఠం దక్కించు కోవాలని అధికార కాంగ్రెస్ పార్టీ కంటిమీద కునుకు లేకుండా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది.

## పరీక్షా కేంద్రాలలో తనిఖీలు

300 మందికి గాను 278 మంది హాజరై 22 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా మధ్యాహ్నం 1082 మందికి గాను 1039 మంది హాజరు కాగా 43 మంది గైర్హాజరయ్యారు.మొత్తం రోజువారీగా రెండు సెషన్లలో కలిపి 2412 మందికి గాను 2320 మంది హాజరై 92 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అన్ని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు.

## గంజాయి పట్టివేత

, జోధ్ పూర్ ,రాజస్థాన్ లు ఒడిశా రాష్టం లోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయి, కారు, 2 సెల్ ఫోన్లు, ఇద్దరు ముద్దాయిలను ( వీటి మొత్తం విలువ రూ.10,73,500) భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది.. ఈ తనిఖీలలో కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, హరీశ్, విజయ్ వీరబాబు, ఉపేందర్ లు పాల్గొన్నారు. గంజాయిని పట్టుకున్న సిబ్బందిని ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ +.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ .గణేష్, తిరుపతి అభినందించారు.

# అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టం...



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు తప్పనిసరి**

**టీ మీడియా ,ఫిబ్రవరి 5, ఖమ్మం:**లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలిఅన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు.పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి12 డ్రాఫ్ట్ లేఔట్, 4 ఫైనల్ లేఔట్ లను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డీఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ



పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, డిస్ట్రిక్ట్ టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాజేందర్, ఏదులాపురం టౌన్ ప్లానింగ్ అధికారి, ఈఈ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి, డీఈ ఇరిగేషన్ కే. రాజేష్, తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, శ్వేత, అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**టీ మీడియా ,ఫిబ్రవరి 5, భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా జనవరి నెలలో 49 రోడ్డు ప్రమాదాలు జరగగా 17 మంది మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో మరొక్క ప్రాణం పోకుండా తక్షణమే అవసరమైన అన్ని నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ప్రమాదాల వివరాలను సమీక్షిస్తూ, ప్రమాదాలకు దారి తీసే కారణాలను గుర్తించి వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల మరమ్మతుల కోసం ప్రత్యేకంగా రోడ్డు రిపేర్ గ్యాంగ్‌ను ఏర్పాటు చేయాలని, రహదారుల మరమ్మతులకు అవసరమైన సామాగ్రి, పనిముట్లు, వనరులపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే గుంతలు, దెబ్బతిన్న రహదారులు, సూచికల లేమి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.పాఠశాలల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, రహదారి భద్రత అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు, చిత్రాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్సీసీ విద్యార్థుల ద్వారా హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ప్రతి బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలపై క్రమం తప్పకుండా నివేదికలు అందించాలని, ఎక్కడైనా రక్త కొరత ఉన్నట్లయితే వెంటనే రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ప్రమాదాలు జరిగిన అత్యవసర సమయాల్లో బాధితులకు తక్షణ వైద్య సేవలు అందేలా వైద్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా సమగ్ర ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాలని, ఎక్కడ సిగ్నల్ లైట్లు అవసరమో, డైవర్షన్లు, డివైడర్లు, ప్రమాద సూచికలు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు



వివరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులపై చేపడుతున్న మరమ్మతులు, కనెక్టివిటీ రహదారుల పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూలి , ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో నిర్ణీత కాలపరిమితిలో తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు. అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్స్, అనుమతులు, ఇతర సాంకేతిక చర్యలు వేగంగా చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి డిఈ నాగేశ్వరరావు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గుండాలను అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తా

**కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**టీ మీడియా ,ఫిబ్రవరి 5, గుండాల**

నీతి అయోగ్‌కు ఎంపికైన గుండాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం గుండాలకు విచ్చేసిన కలెక్టర్ నీతి ఆయాగ్ 2.0 సమీక్ష కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. విద్య, ఆరోగ్యం న్యూట్రిషన్, శానిటేషన్ అధికారులు తీసుకుంటున్న చర్యలు అభివృద్ధిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రజలు చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన పౌష్టికాహారం అందిస్తూ సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెనూ అమలు చేయాలని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ శాఖ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని మౌలిక వసతులు కల్పించాలన్నారు. సంపూర్ణ అభియాన్ 2.0 ద్వారా అన్ని గ్రామాలకు రోడ్లు వసతులుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు, తహసీల్దార్ ఖాసీం, సీఈఓ నాగలక్ష్మి, జిల్లా, మండల స్థాయి అధికారులు నూతన సర్పంచులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీ రాజకీయ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

**కలెక్టర్ కు పలు సమస్యలను విన్నవించిన నూతన సర్పంచులు**

మండలానికి విచ్చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను సర్పంచులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రహదారులు, సిసి రోడ్లు, విద్య, వైద్యం, రహదారులు, పబ్లిక్ టాయిలెట్స్, డ్రైనేజీ, గ్రంథాలయం, అంతర్గత రహదారుల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత తదితర సమస్యలతో వినతిపత్రం



అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కోరం సీతారాములు, జరుకుల కిషన్, ఈసం సుమలత, కల్తి కృష్ణారావు, కల్తి కృష్ణవేణి, భూక్య మంగమ్మ, చింత వెంకటేశ్వర్లు, కల్తీ రాధా, కల్తీ రజిత, ఢిల్లీ వసంతరావు, ఈసం సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.